ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి






# తోలు తీస్తున్న టోల్ ప్లాజా..?



**భిక్కనూర్ జనవరి 18 (ప్రజాజ్యోతి)**

భిక్కనూర్ టోల్ ప్లాజా తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో, హైదరాబాద్-నిజామాబాద్ మధ్య జాతీయ రహదారి 44 పై ఉంది.
ప్రయాణికుల సౌలభ్యం కోసం ఫాస్ట్?ట్యాగ్, పలు గేట్?లతో 24/7 పనిచేస్తుంది. దీని నిర్వహణ సాహకర్ గ్లోబల్ లిమిటెడ్ చూస్తుంది. ఇది రహదారి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రాంతీయ రవాణాకు కీలకమైనది.

**టోల్ ప్లాజా అంటే ఏమిటి..!**

టోల్ ప్లాజా అంటే జాతీయ,రాష్ట్ర రహదారులపై వాహనదారులు రోడ్డును ఉపయోగించినందుకు రుసుము (టోల్) చెల్లించే ప్రదేశం, ఇక్కడ అనేక టోల్ బూత్?లు వరుసగా ఉంటాయి ఈ రుసుము రహదారి నిర్మాణం, నిర్వహణకు నిధులుగా ఉపయోగపడుతుంది. అలాగే వాహనం రకం, బరువు ఆధారంగా అమౌంట్ చెల్లించాలి. ప్రస్తుతం

-మిగతా 2లో..

## విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**




**కామారెడ్డి ప్రతినిధి జనవరి 18. (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. గత పదేళ్ల పాలనపై విమర్శలు గుప్పించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు.
పశుసంవర్ధక శాఖ మరియు పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

-మిగతా 2లో..

- గతవార్డు లను కోల్పోయిన తాజా మాజీలు
- పక్కవార్డులలో పోటీకి సిట్లపై కర్చీఫ్ లు
- పోటీదారులకు తలనొప్పిగా మారిన రిజర్వేషన్
- మొదలైన బేరసరాలు బుజ్జగింపులు
- బిఫామ్ రాకుంటే ఇండిపెండెంట్ కు సై

# రిజర్వేషన్లతో అయోమయంలో ఆశావహులు



**ఆర్మూర్,జనవరి 18(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్,మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వార్డులనుసిద్ధం చేసుకున్నా ఆశవహులు ప్రకటంచిన రిజర్వేషన్ లతో ఒక్కసారి అవక్కాయ్యారు. మాకేఅనుకూలంగావస్తాయనుక న్న రిజర్వేషన్ లు మారి పోయే సరికి ఆశవహులు నిరూత్సవానికి లోనయ్యారు. ఎంత ఉహించుకున్నారో అంతలోనే ఆశలు వదులుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ కౌన్సిలర్ కావాలనే తాపత్రయం వెంటాడు తోంది ఏదైతేనేం పక్క వార్డ్ లో కర్చీప్ వేస్తా అనే ధోరణి లోకి వెళ్లి పక్క వార్డ్ చోట మోట నాయకులను సంప్రదించి బేరసరాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్,బీజేపీ,బిఆరఎవతీతీచస్ బిఎస్పి,అప్ ఎంఐఎం,జనసేన పార్టీల అభ్యర్థులు పోటీలో ఉండబోతున్నారు.

-మిగతా 2లో..

తోలు తీస్తున్న

# టోల్ ప్లాజా..?

నగదు చెల్లింపుతో పాటు ఫాస్ట్ ట్యాగ్ వంటి ఎలక్ట్రానిక్ వ్యవస్థలు కూడా అందుబాటులో ఉన్నాయి.

అసలు టోల్ ప్లాజా ఎక్కడ ఉంది..!

ప్రస్తుతం నేషనల్ హైవే అథారిటీ పై నిర్మించిన టోల్గేట్ రెవెన్యూ రికార్డు ప్రకారం బిక్కనూర్ మండల కేంద్రం రామేశ్వర్ పల్లి గ్రామ రెవెన్యూ రికార్డులో నిర్మించారు. అయితే ఈ నిర్మించిన టోల్ ప్లాజా కు రామేశ్వర్ పల్లి టోల్ ప్లాజా పేరు పెట్టకుండా మండల కేంద్రమైనటువంటి బిక్కనూర్ టోల్ ప్లాజా అని పేరును ఎల కేటాయించారు. అనేది ప్రశ్నార్థకంగా మారింది.

టోల్ ప్లాజా ఎలా పనిచేస్తుంది..!
రుసుము వసూలు వాహనాలు టోల్ ప్లాజా గుండా వెళ్లే ముందు ఆగే చోట లేదా ఎలక్ట్రానిక్ వ్యవస్థ ద్వారా డబ్బు చెల్లించాలి. ఈ డబ్బు రోడ్ల నిర్మాణం, నిర్వహణ మరియు మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి ఆదాయంగా మారుతుంది.
వాహన రకం కారు, బస్సు, ట్రక్ వంటి వాహన పరిమాణం, బరువును బట్టి టోల్ రుసుము మారుతుంది పాదచారులు,ద్విచక్ర వాహనాలకు సాధారణంగా మినహాయింపు ఉంటుంది.

ఆధునిక వ్యవస్థలు..!
పాతకాలపు టోల్ బూత్?ల స్థానంలో ఫాస్ట్ ట్రాగ్ వంటి ట్యాగ్?లు, ఆటోమేటిక్ సిస్టమ్స్ ద్వారా వేగంగా టోల్ చెల్లించవచ్చు

ప్రయోజనాలు..!
రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు సమకూరుస్తాయి.
రహదారి నాణ్యత మెరుగుపడుతుంది. ప్రమాదాలు తగ్గుతాయి.
వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణానికి దోహదపడతాయి

ఇంతకీ ఈ టోల్ ప్లాజా శివారు ఎక్కడ..?

టోల్ ప్లాజా లో హెచ్ సి ఓ కంపెనీ 2025 ఫిబ్రవరి 14 న కాంట్రాక్ట్ తీసుకోవడం జరిగింది. ఇందులో ప్రస్తుతం 50 మంది వర్కర్లతోని పనిచేస్తుంది. టీబీఆర్ అనేదాని కింద అంటే మ్యాన్ పవర్ డబ్బులు హ్యాండ్ ఓవర్ చేయడం అనేటువంటిది. సంస్థ నిర్వాహకులు ప్రకాష్ మేనేజర్ చెప్పడం జరిగింది.

ఎన్నోసార్లు ధర్నాలు..!
టోల్ ప్లాజా వద్ద అనేకసార్లు ధర్నాలు జరిగిన ఘటనలు అనేకం
అంతేకాదు ఇక్కడ టోల్ పేరుతో తోలు తీయడంలో ఆరు తేరీన సిబ్బంది. ముఖ్యంగా ఎన్నోసార్లు షెడ్డులు కూడా ధ్వంసం చేశారు. ఇక్కడ లో కాంప్రమైజ్ అంతా కేవలం యాజమాన్యం మాత్రమే పర్యవేక్షణ అంటున్న సిబ్బంది. చేతులు దులుపుకుంటూ జవాబు దారితనం లేకుండా మాకేం తెలవదు అన్నట్లు వ్యవహరిస్తున్న ఈ యొక్క కాంట్రాక్ట్ నూతన సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం?

సొంత శివారు వారు సైతం లో కాంప్రమైజ్..!
పక్కనే ఉన్న టోల్ ప్లాజాలకు గ్రామాలు సహకరించి టోల్ ప్లాజాను ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాలు సహకరించాయి. ఈ విషయం దేవుడు ఎరుగు కానీ తమకు ఏమి పట్టదు అన్నట్టు చూసి చూడనట్లు వ్యవహరించకుండా, సహకరించకుండా, ప్రాంతీయ వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నారు. కచ్చితంగా టోల్ చెల్లించాల్సిందేనని లేదంటే ఇంకో మార్గం లేదని నిర్వాహకులు మొండి వైఖరి.

ప్రాంతీయ ప్రజలు తీవ్ర అసంతృప్తి...!
చుట్టుపక్కల ప్రాంతాలు గ్రామాలు సైతం ఎంతో యాసప్రాయాసాలకు అణిగిమనిగి టోల్ ప్లాజా నిర్వాహనకు సహకరించారు. ఇట్టి విషయాన్ని నిర్వాహకులు మర్చిపోయి టోల్ ప్లాజాకు ఆనుకొని ఉన్న గ్రామాల వాహనదారులకు కూడా టోల్ చెల్లించాల్సిందే లేదంటే మంత్లీ పాస్ తీసుకోవాల్సిందే ఇందులో ఎలాంటి కాంప్రమైజ్ లేదు అని చెప్తున్నా నిర్వాహకులు.

ప్రాంతీయ వాహనదారులు తోల్ చెల్లించాలా..!
టోల్ ప్లాజా కు ఆనుకొని ఉన్న ఆయా గ్రామాల ప్రజల వాహనాలకు టోల్ ప్లాజా చెల్లించే అవకాశం గతంలో లేదు ఎందుకంటే వారు సహజంగా స్థానికులు కారణంగా వారికి టోల్ అనేది ఆధార్ కార్డు చూపిస్తే లేదా ఐడెంటిటీ చూపిస్తే వదిలేసేవారు ఇప్పుడు అలా కాదు ఇప్పుడు వచ్చిన కొత్త కాంట్రాక్ట్ వ్యవస్థ నిర్వహణ దురుసుగా ప్రవర్తిస్తూ కచ్చితంగా ఎవరైనా సరే టోల్ ప్లాజా వద్ద రుసుము చెల్లించాల్సిందే వాహనం కదరాల్సిందే అంటున్న వైనం.

వాహనదారులు ఆగ్రహం..!

స్థానిక ప్రజానీకానికి అనేక రకాలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు వాహనాలు తిరగడం సహజం సొంత పనులైన మరే ఇతర పనులైన లేదా ఇతరత్రా కారణాల వలన ప్రయాణాలు జరపాలంటే కచ్చితంగా టోల్ చెల్లించాల్సిందేనా స్థానికులకు అవకాశం ఎందుకు లేదు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే హోథాటి వాళ్ళు ఏం చేస్తారు అనేది వేచి చూడాల్సిందే.

# రిజర్వేషన్లతో అయోమయంలో ఆశావహులు

36 వార్డ్ లలో ఎన్నికల పోటీ మాత్రం ఉండబోతోంది కచ్చిత మైన స్థానాలు ఎవరికీ అనేది ఎన్నికల షెడ్యూల్ రాగానే పార్టీల అభ్యర్తులను ప్రకటిస్తారు. పోటీ చేయడానికి ఇదివరకే అభ్యర్థులు పార్టీలకు దరఖాస్తు పెట్టుకున్నారు. ఏ వార్డ్ ఎవరినేది ఇంకా తెలీది ఉంది ప్రధాన పార్టీల బి ఫామ్ కొరకు కొందరు. ఎంపీ ఎమ్మెల్యే లా పైరవీలు చేస్తున్నారు. టికెట్ పొందే వరకు విశ్రాంతి తీసుకోమని కొందరు పోటీ చేసే నాయకులు చెప్తున్నారు,పార్టీ లా టికెట్ దక్కాకపోతె రెబల్ గా మారి ఇండిపెండెంట్ గా రంగంలో ఉండడానికి సింద్ధంగా ఉన్నారు. కొందరు సినీయర్లు

**ప్రధాన పార్టీలు బిఫామ్ లు ఇవ్వకుంటే కిలాఫ్**

ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలు ఈసారి ఒక చరిత్ర గా ఉండబోతున్నాయి ఏ పార్టీ కూడా పూర్తి గా చైర్మెన్ స్థానాలను గెల్చుకునే అవకాశం అయితే కనపడడంలేదు పార్టీలలో ఉన్న వారే పార్టీ వారినికాదని ఇంకొకరికీ పనిచేసే పన్నగాం అయితే పన్నుతున్నారు. అని కొందరు పార్టీల నాయకులు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే బీజేపీ అధికారకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బిఆరచవతీతీచస్ ముగ్గురు మధ్య ఆర్మూర్ మున్సిపల్ పోరు ఉండబోతుంది చైర్మెన్ గిరి ఎవరికి దక్కుతుందో వేచిచుడాలి

## నూతన పాలకవర్గానికి సన్మానం

**కమ్మర్ పల్లి జనవరి 18,ప్రజా జ్యోతి.**

కమ్మర్?పల్లి మండలం నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శనివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కంపదండి అశోక్,ఉప సర్పంచ్ లింగాల శశిధర్?లతో పాటు వార్డు సభ్యులు బరిసి సురేష్,చిడబోయిన మధు,రసకొండ దేవేందర్,మామిడి ఆమని,ఈర్నాల లక్ష్మి,రాథోడ్ జ్యోతి సీసీ అలేఖ్య, సన్మానించారు.
గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.
నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ,తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ,నాగపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు బట్టు బాలహంస,కంపదండి మాధవి,రావుట్ల లత,అచ్చ గంగాజల,మామిడి ఆమని, వివోఏ సుభాష్, పాల్గొన్నారు.



## కోటల్ పల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 18 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండలం సర్పంచ్ భూక్యా లత పాండు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని గుపన్ పల్లి బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో భూక్యా లత పాండు కండువా కప్పుకొని పార్టీలో చేరారు. తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన భూక్యా లత పాండు తో పాటు వారి వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్?లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నమ్మకాన్ని కలిగించాయని కాంగ్రెస్?లో చేరడానికి కారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్,రాజ్యం, ఆనంద్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం



గత పదేళ్లలో అభివృద్ధి శూన్యంగత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని మరియు ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు.
?మౌలిక సదుపాయాల కల్పన
?కళాశాల ఆవరణలో విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.
?కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.

## బైకును దొంగతనం చేసిన వ్యక్తి రిమాండ్

మెండోరా మండలం లోని దూద్గాం గ్రామ శివారులో గల ఆర్.కె ఫంక్షన్ హాల్ దగ్గర పోచంపాడు కి చెందిన సయ్యద్ అజమ్ అనే వ్యక్తి యొక్క బైకును నిర్మల్ కి చెందిన షిండే గణేష్ అనే వ్యక్తి 14.01.2026 రాత్రి బైకు దొంగలించగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి అట్టి వ్యక్తిని రిమాండ్ కి పంపినట్లు మెండోరా ఎస్సై సుహాసిని తెలిపారు



# రెండోవ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే





**ఎల్లారెడ్డి, జనవరి- 18(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదివారం విస్తృతంగా పర్యటించి, వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని ఆయన నేరుగా పరిశీలించారు. వార్డు ప్రజలతో ఎమ్మెల్యే మదన్ మోహన్ సన్నిహితంగా మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను ప్రత్యక్షంగా తమకు వివరించగా, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రస్తావించిన చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే అధికారులు నోట్ చేసుకునేలా ఆదేశించారు. గత 30 సంవత్సరాల్లో తమ వార్డులో ఈ స్థాయిలో అభివృద్ధి ఎప్పుడూ జరగలేదని, కేవలం మదన్ మోహన్ ఎమ్మెల్యే అయ్యాకే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని హర్షం కాలనీ వాసులు వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎమ్మెల్యే కృషిని ప్రజలు ప్రశంసించారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అక్కడికి వచ్చిన మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల సమస్యలను నమోదు చేసుకొని,



వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ వార్డు అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా ప్రభుస్వామి జాతర



### ఆలయానికి పోటెత్తిన భక్తులు

**సదాశివనగర్ జనవరి 18 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని దగ్గి గుట్టపై వెలిసిన శ్రీ ప్రభుస్వామి ఆలయంలో మాఘమా అమావాస్య సందర్భంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరు గాంచిన ప్రభుస్వామిని దర్శించుకోవడానికి తెల్లవారుజామున నుంచే చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.జాతర సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు భక్తుల మధ్య భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తులు తమ కోరికలు నెరవేరాలని మొక్కులు చెల్లించుకున్నారు.గుట్టపైకి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రభుస్వామి





కరుణతో తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు నెలకొన్నాయని, ఆర్థిక సమస్యలు తొలగాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయ ఆవరణలో పెద్ద సంఖ్యలో దుకాణాలు వెలిసాయి. చిన్న పెద్ద తేడా లేకుండా దుకాణాలలో వస్తువులను కొనుగోలు చేశారు. జిల్లాలోని నలుమూలల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచారు

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి జనవరి -18 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోండ్ల శ్రీనివాస్ శనివారం సాయంత్రం తన పొలంలో ట్రాక్టర్ తో కేజీవిల్ కొట్టే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరై పూల మాల వేసి సంతాపం తెలిపిపారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులకు బంగారు పతకాలు

### జనగామ గ్రామానికి గర్వకారణం





**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 18**

బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు డాకురు నిక్షిత, కుమ్మరి ధనుష్ కుమార్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ కరాటే సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ విజయంతో వారు వచ్చే ఏప్రిల్ నెలలో ముంబైలో జరగనున్న నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యారని గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. విద్యార్థుల ఈ ఘన విజయంలో కోచ్‌లు కేకే స్వామి, కోచ్ చింటూ వారి శిక్షణ కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. జనగామ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో వెలుగొందేలా చేసిన విద్యార్థులను గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు.

## తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 18**

బీబీపేట మండలంలోనీ కోనాపూర్ గ్రామంలో ప్రతి రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి( ూజుూ)భూపాల్ సంతోష్ రైతులకు సూచించడం జరిగింది. ఈరోజు మండలం కోనాపూర్ గ్రామంలో రైతుకు గుర్తింపు కార్డుల ప్రక్రియ కార్యక్రమం పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రతి రైతు పట్టాదార్ పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించడం జరిగింది వ్యవసాయ శాఖ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రావాలంటే రైతు గుర్తింపు కార్డు తప్పని సరి చేసుకోవాలని తెలపడం జరిగింది. రైతు వేదికలలో లేదా మీ సేవ కేంద్రాలలో చేసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేష్,ఉప సర్పంచ్ గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కు సన్మానం

**సదాశివనగర్ జనవరి 18 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో మూడు రోజుల పర్యటనలో భాగంగా విచ్చేసిన గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, వడ్గామ్ శాసనసభ్యులు జిగ్నేశ్ మెహ్వాన్ జీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం స్వగృహంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య మరియు ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు



# కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా

## షబ్బీర్ అలీ

కామారెడ్డి ప్రతినిధి జనవరి 18. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చాను. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది" అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డికి ?25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రోటోకాల్ రాజకీయాలపై విమర్శలుస్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ధ్యాస ఉంది.అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం" అని మండిపడ్డారు.అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

**కొడంగల్‌తో సమానంగా నిధులు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు.ప్రస్తుత అభివృద్ధి పనుల వివరాలు:



ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ.
వార్డుల అభివృద్ధి: పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం.
15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఆదివారం ప్రారంభం ఇచ్చామని అన్నారు
అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి
"ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు.శిలాఫలకాలు వేయనివ్వకపోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డినిఅభివృద్ధి చేసి తీరుతా" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు

# సిద్ధాపూర్ తాండ సర్పంచ్ కు లబనా సమాజ్ సన్మానం

## చలో నాందేడ్ 24,25 కు పిలుపు





**గాంధారి, జనవరి 18 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం సిద్ధాపూర్ తాండ సర్పంచ్‌తో పాటు వర్ని మండల్ పోరం వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బాల్ సింగ్ నాయక్‌ను లబనా సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ విషయం లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లబనా సమాజ్‌కు చెందిన ప్రతినిధులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సిద్ధాపూర్ తాండ సర్పంచ్‌గా, వర్ని మండల్ పోరం వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బాల్ సింగ్ నాయక్‌కు అభినందనలు తెలుపుతూ, సమాజం తరపున ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబనా సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు రతీరామ్ నాయక్, జగదీష్ నాయక్, నారాయణ నాయక్, డా. రాంచంద్, అన్నస్‌రావు, చందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ నెల 24, 25 తేదీలలో నాందేడ్‌లో నిర్వహించనున్న హింద్ దీ చాదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "చలో నాందేడ్‌ చలో నాందేడు అనే నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ
## ఐకెపి క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**కామారెడ్డి టౌన్, జనవరి 18( ప్రజా జ్యోతి)**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుంది. ఇందుకు ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) సంఘాల కృషి వెలకట్టలేనిది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.ఆదివారం కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో ఏర్పాటు చేసిన ఐకేపీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ..గతంలో మహిళలు కేవలం గడప దాటడానికే ఇబ్బంది పడేవారని, కానీ ఇందిరమ్మ స్ఫూర్తితో వచ్చిన ఐకేపీ ద్వారా నేడు మహిళలు స్వయం ఉపాధితో లక్షల రూపాయల టర్నోవర్ చేస్తున్నారని ఆయన గుర్తుచేశారు.మహిళలు కేవలం గృహిణులు కాదు, కుటుంబానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆర్థిక యోధులు అని ఆయన ప్రశంసించారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి కట్టుబడి ఉందని, గతంలో ప్రకటించిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. పావలా వడ్డీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాల కల్పనలో మహిళలకు ప్రభుత్వం పూర్తి



సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఐకేపీ సిబ్బంది గ్రామగ్రామాన తిరిగి మహిళలను సంఘటితం చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ డైరీ మరియు క్యాలెండర్ కేవలం తేదీల కోసం మాత్రమే కాకుండా, ఈ ఏడాదిలో ఐకేపీ సాధించబోయే విజయాలకు సూచికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.?కామారెడ్డి తన సొంత గడ్డని, ఇక్కడి ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం ఎంతైనా కష్టపడతానని ఆయన ఉద్వేగంగా మాట్లాడారు. ఐకేపీ కార్యాలయాల భవన నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# బెల్ట్ షాపులు తీసివేయాలి

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 18**

బీబీపేట మండలంలోని మందాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు మూసివేయాలని గ్రామ సర్పంచ్ కి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో మద్యానికి బాని సరి అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డు బారిన పడ్డాయని తెలిపారు. మరియు మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురై తమ జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా అనేక బాధలు కలిగిస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని యువత మత్తుకు బానిసై ప్రమాదాలకు గురవుతున్నారని వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నాయని యువజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్ ల నిర్వాహకులను గ్రామంలో మద్యం విక్రహించకుండా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్ యాదవ్, ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ గంగుబాయి, మరియు పాలకవర్గ సభ్యులు యువజన సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.



# రైతు--కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకు గాంధారిలో పోరు యాత్ర ప్రారంభం

**గాంధారి, జనవరి 18 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం రైతు--కార్మిక--కర్షకుల పోరుయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ మోహన్, జిల్లా కార్యదర్శి పి.దశరథ్ పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్లు, ఉపాధి హామీ చట్టంలో ప్రతిపాదిత మార్పులు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మత భావోద్వేగాలతో దేశాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, దేశ సంపదను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోదీ ప్రభుత్వం కంకణం గట్టుకుందని విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించిన రైతు--కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేపు కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కూలీలు, రైతులు, కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రకాష్ నాయక్, సరాబ్ కిషన్‌రావు, మధు, సాయిలు, దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల పురోభివృద్ధికి తోడ్పడండి

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత
- తొలిసారిగా మేడారంలో క్యాబినెట్ సమావేశం
- నేడు మేడారం గద్దెల పునర్నిర్మాణం
- సీఎం రేవంత్ రెడ్డి తో ప్రారంభం
- గుమ్మడి లక్ష్మీనారాయణ,ఆదివాసీ రచయిత





**రామారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)**

చరిత్రలో సంచలన మార్పు. గిరిజన కుంభమేళాకు ఊహించని రీతిలో ప్రభుత్వం రూ. 251 కోట్లు కేటాయించి వందేళ్లు చరిత్రకు పునర్వైభవం తీసుకురావడం శుభ పరిణామం. అలాగే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తెలంగాణలోని 9 తెగల ఆదివాసీల చిరకాల సమస్యల పరిష్కారానికి ఈ క్రింది నిర్ణయాలు తీసుకోవాలని ఆదివాసీలు కోరుతున్నారు.రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ భూభాగంలో నివసిస్తున్న ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాన్ని జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రత్యేక గిరిజన జిల్లాలు ఏర్పాటు చేయాలి.మేడారం పరిసర ప్రాంతాన్ని యూనిట్ గా తీసుకొని 'సమ్మక్క మేడారం' మండలముగా గుర్తిస్తూ..ములుగును 'సమ్మక్క-సారక్క ములుగు' (ఎస్ ఎస్ ములుగు)జిల్లాగా పేరు మార్చాలి.ఆసియా ఖండంలోనే పెద్ద కుంభ మేళాగా భావిస్తున్న మేడారం ప్రాంతంలో నవీకరణకు తోడు భారత దేశంలో గొప్ప ఆదివాసీ పోరాట యోధుల స్మారక చిహ్నాలను కూడా ప్రతిష్టించాలి.జాతరకు మూల స్తంభం అయిన సుమారు 150 కోయల ఇలవేల్పుల ప్రాశస్థాన్ని గుర్తిస్తూ... ఆయా ఆదివాసీ తలపతులకు తగిన నిధులు కేటాయించాలి.సమ్మక్క సారక్క జాతరకు ఈసారి ఆదివాసీల గొట్టు, గోత్రాలు, కోయ గిరిజనులు ఆరాధించే జంతువులు, పక్షులు.. ఇతర సాంస్కృతిక జీవన సంబంధాలను తెలుపుతూ జరుగుతున్న సుందరీకరణను, కోయల పోరాట చరిత్ర, సంస్కృతిని వివరించేలా ప్రభుత్వమే చలన చిత్రం నిర్మించాలి.ఐదవ షెడ్యూల్ లో గిరిజనుల ఏజెన్సీ పరిపాలనను నిర్దేశించిన పెసా చట్టం అమలును పటిష్టం చేయాలి.జస్టిస్ బి. ఎన్. లోకూర్ కమిటీ (1985) రిపోర్టుని పునః పరిశీలించి తెలంగాణ గిరిజనుల రిజర్వేషన్లు, చట్టపరమైన రక్షణలను ప్రక్షాళన చేయాలి. ఎస్టీ జాబితాలో చేరిన మైదాన జనులకు ఎస్టీ ఆర్ సూచించిన 14 సూత్రాలు ప్రకారం వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.2020 ఏప్రిల్ 20 నుండి సుప్రీం కోర్టు పెండింగ్ లో ఉన్న జీవో నంబర్. 3ని పునరుద్ధరించేలా, దాని స్థానంలో కొత్త చట్టం తెచ్చి క్రమబద్ధీకరించాలి. ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ ఆదివాసీ యువతకు 100శాతం ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలి. ఏజెన్సీ డి.ఎస్.సి నిర్వహించాలి.ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఆదివాసీలకు తొలి ప్రాధాన్యతనిస్తూ 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తూ... ఏజెన్సీ రైతులకు పంట రుణాలు అందేలా చూడాలి.ఐటీడీఏలను బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి పాలక మండలి సమావేశాలు నిర్వహించాలి.మేడారం జాతర నిర్వహణ విజయవంతం కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్ బోర్డులో ఆదివాసీలను నియమించేలా ప్రత్యేక జీవో తీసుకురావాలి.



మేడారం జాతర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు అధికారిక సెలవులు ప్రకటించాలని కోరుతున్నారు.మేడారంలో ట్రైబల్ మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చెయ్యాలని ఆదివాసీలు కోరుతున్నారు.మేడారం కేంద్రంగా ట్రైబల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి మార్గాలను పెంపొందించాలి.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన కేటీఎస్ విద్యార్థిని



**గాంధారి, జనవరి 18 (ప్రజాజ్యోతి)**



అదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో స్థానిక కేటీఎస్ పాఠశాల విద్యార్థిని సాయి చెల్సియా రాథోడ్ సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరచి సిల్వర్ మెడల్ సాధించింది.ఈ ఘనవిజయం పట్ల పాఠశాల యాజమాన్యం పరశురామ్, సూరత్ రామ్, హరి సింగ్, విజయ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని సాయి చెల్సియా రాథోడ్ భవిష్యత్తులోనూ క్రీడలలో మరింత ప్రతిభ కనబర్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించరు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి టౌన్ జనవరి 18( ప్రజా జ్యోతి)**

రాబోయే మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు, కామారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసే అభ్యర్థులు 19వ తేదీ నుండి 21 తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ ఆలీ నివాసంలో స్వీకరించబడుతుందని. కాంగ్రెస్ పార్టీ పట్టణంలో అధ్యక్షుడు పండ్ల రాజు ప్రకట ద్వారా తెలిపారు.

## విజేతలకు బహుమతుల అందజేత

**సదాశివనగర్ జనవరి 18 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో ఆదివారం వాలీబాల్, కబడ్డీ క్రీడల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. వాలీబాల్ లో విన్నర్ రుద్ర సేన, కబడ్డీ విన్నర్ హిందూ యూత్

పోటీల్లో గెలుపొందిన జట్లకు గ్రామ సర్పంచ్ యం. శ్రీనివాస్ గౌడ్ పాలకవర్గం ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచుతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు. క్రీడల నిర్వహణకు సహకరించిన నిర్వాహకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## నాగిరెడ్డిపేట మండలానికి మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తా

### -ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**నాగిరెడ్డిపేట్,జనవరి18(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండలానికి మినీస్టేడియం ఏర్పాటు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని నిర్వహించిన నీరుడి రాజన్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఆరు రోజులుగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నీరుడి రాజన్న క్రికెట్ టోర్నమెంట్ లో మండలంలో 30 జట్లు పాల్గొనడం హర్షణీయం అని,ఈ క్రీడలు నిర్వహించిన నిర్వహకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ పోటీల్లో తాండూర్ జట్టు మొదటి బహుమతిగా,రెండవ బహుమతి గోపాల్ పెట్ 11 స్టార్ గెలుపొందడంతో వారికీ శుభాకాంక్షలు తెలిపారు.క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. నియోజవర్గంలో క్రీడలకు పెద్దపీట వేస్తామని,క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నాగిరెడ్డిపేట మండలానికి మినీ స్టేడియం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.క్రీడాకారులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.నీరుడి రాజన్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి రాజుకు అభినందనీయమన్నారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన తాండూర్ జట్టుకు మొదటి బహుమతిగా రూ.15,555/-,రెండవ బహుమతిగా గోపాల్ పెట్ 11స్టార్ కు 11,111/-నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సురేందర్ గౌడ్,సాయా గౌడ్,యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# రూ.21 కోట్ల ప్రత్యేక నిధులతో నాగిరెడ్డిపేట అభివృద్ధి.

### రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
### -ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**నాగిరెడ్డిపేట్,జనవరి18(ప్రజాజ్యోతి):**
రూ.21 కోట్ల ప్రత్యేక నిధులతో నాగిరెడ్డిపేట మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆదివారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మండలంలోని పోచారం ప్రాజెక్టును టూరిజం ద్వారా రూ.3 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పోచారం ప్రాజెక్టు పర్యాటకులు సౌలభ్యం మేరకు బోటింగ్,పార్కింగ్,రెస్ట్ రూమ్ తో పాటు ప్రాజెక్టు మధ్యలో ఉన్న ఐలాండ్ ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే తాండూర్ గ్రామంలో మహామాన్విత క్షేత్రమైన సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర గల త్రిలింగేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేయుటకు రూ.77 లక్షలు మంజూరు చేయించామని తెలిపారు.భారీ వర్షాలు వరదల కారణంగా మండలంలోని మంజీర నది ఉప్పొంగడం,నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల వేలాది ఎకరాలు ముంపుకు గురై రైతులు నష్టపోతున్నారని,అందుకుగాను మంజీరా నదిలో కాలువలో పూడికత కోసం రూ.2 కోట్ల 8 లక్షల మంజూరయ్యారని ఆయన స్పష్టం చేశారు.నాగిరెడ్డిపేట పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామమని రైతులకు అవసరమైన గిడ్డంగి గోదాం లేకపోవడంతో ఇబ్బందులకు గురిఅయ్యారని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ద్వారా మండల కేంద్రానికి సమీపంలో మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో 10 ఎకరాల్లో గిడ్డంగుల గోదాం నిర్మిస్తామని అందుకు 16 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.గోపాల్ పెట్ బస్టాండ్ పునర్నిర్మాణ కోసం 33 లక్షల రూపాయలు మంజూరు చేసి వాటి పనులు పూర్తి చేయించామని తెలిపారు.త్వరలో దాన్ని ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులో తెస్తాం అన్నారు.మండలానికి రూ.21 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయనందుకు ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్మానించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సురేందర్ గౌడ్,సాయా గౌడ్,యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలి

## సీఐ రాజారెడ్డి



**ఎల్లారెడ్డి, జనవరి -18 (ప్రజా జ్యోతి )**
రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని వాహనాదారులకు ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎల్లారెడ్డి సమీపంలోని హాజీపూర్ తండా కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. అనంతరం హాజీపూర్ తండా వద్ద ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదకరమైన చెట్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణ లక్ష్యంగా రోడ్డు భద్రత నియమాలపై పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాద లకు కారణం అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం హెల్మెట్ సీల్ బెడ్ వాడకపోవడం టాపిక్ నిబంధనలను పాటించకపోవడం అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడప రాదని సూచించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారు రాత్రి సమయంలో లైట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని రోడ్డు దాటే సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించేటప్పుడు ప్రమాదాలు తగ్గి ప్రాణా నష్టం వివరించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, ఘన సన్మానం

### రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం ఎమ్మెల్సీ

**కామారెడ్డి రూరల్ జనవరి 18 ప్రజా జ్యోతి**

రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్?తో శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా సర్పంచ్ చిందం మల్లేష్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకతతో పాటు ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు.
సర్పంచ్ చిందం మల్లేష్ ఇసనపల్లి నూతన సర్పంచ్ దూకి లచ్చయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం ఎమ్మెల్సీ కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు కూడా గ్రామ సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సన్మానం



**రామారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామం సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా శివరాణి రాజేందర్ కు రామారెడ్డి మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిద్ద మైసమ్మ ఆలయం వద్ద ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి, జనవరి - 18(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామానికి చెందిన బోండ్ల శ్రీనివాస్ శనివారం సాయంత్రం ప్రమాదావశత్తు తన పొలంలో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధిత కుటుంబాలకు ఇంటికి వెల్లి అంత్యక్రియలకు హాజరై భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అడంగా ఉంటానని భరోసానిచ్చారు. ఇటువంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని తీవ్ర మనోవేదనకు గురయ్యారు, పొలాలకి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలియచేశారు. అయినవి అంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమ సాయిబాబా, బోండ్ల సాయిలు, నాగం గోపికృష్ణ తదితరులు ఉన్నారు.

# మంజీర నదిలో భక్తుల పుణ్యస్నానాలు



**నాగిరెడ్డిపేట్,జనవరి18(ప్రజాజ్యోతి):**
మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మండంలోని మంజీరా నది శివారు ప్రాంతం గోలి లింగాల,వెంకంపల్లి గ్రామ సమీపంలోని ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పవిత్రమైన మంజీరా నదీ తీరం ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాకతో సందడిగా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా దూరప్రాంతాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో నదీ తీరమంతా జనసందోహంగా కనిపించింది. ఈ పర్వదినం సందర్భంగా నదిలో స్నానం చేయడం అత్యంత పుణ్యఫలమని భావించి, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.మంజీరా నది ఒడ్డున కొలువైన శివాలయంలో శివునికి భక్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకుంటూ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఆలయ వచ్చిన భక్తులకు ఆలయ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేశారు.



# భక్తి వైభవానికి ప్రతీకగా నిలిచిన త్రీ హిల్స్ అన్నపూర్ణ జాతర

## రథ మహోత్సవంతో అపూర్వ ఘన ముగింపు







**నిజామాబాద్ రూరల్: జనవరి, 18 (ప్రజా జ్యోతి)**

సిరికొండమండలం పెద్ద వాల్గోట్ గ్రామ పరిధిలోని ప్రసిద్ధ బోడగుట్ట త్రీ హిల్స్ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవం ఈ ఏడాది అపూర్వ వైభవంతో, అపార భక్తజన సమూహం నడుమ ఆధ్యాత్మిక ఉత్సవంగా వైభవోపేతంగా నిర్వహించబడింది. సంక్రాంతి పండుగ సెలవులు కలిసి రావడంతో భక్తుల రాక గత సంవత్సరాల కంటే అనూహ్యంగా పెరిగి, జాతర ప్రాంతమంతా భక్తి సందడితో కళకళలాడింది.

పెద్ద వాల్గోట్ గ్రామంతో పాటు సర్పల్లి తండా, కొండూరు గ్రామాలు, పరిసర మండలాలు, ఇతర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనంతో తమ భక్తిని చాటుకున్నారు. తెల్లవారుజాము నుంచే బోడగుట్ట కొండపై వెలసిన అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. కొండపైకి వెళ్లే దారులు భక్తులతో నిండిపోయి, ఎక్కడ చూసినా జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణలు, భక్తిగీతాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. కొండ శిఖరంపై దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యరూపం భక్తులకు అపార ఆధ్యాత్మిక ఉత్సాహం, మానసిక ప్రశాంతతను కలిగించింది.అమ్మవారి దర్శనానంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసత్రంలో సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కృపతో తమ కుటుంబాల్లో అన్నపూర్ణత, శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షిస్తూ భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. పలువురు భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అన్నీ వర్గాల భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో జాతర నిజమైన సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, వైద్య సౌకర్యాలు, విశ్రాంతి ఏర్పాట్లు, పారిశుధ్య చర్యలు విస్తృతంగా చేపట్టారు. వాలంటీర్లు నిరంతరం సేవలందిస్తూ భక్తులకు దారి చూపడం, క్యూలు క్రమబద్ధీకరించడం ద్వారా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. గ్రామ యువత, మహిళా సంఘాల సభ్యులు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సాయంత్ర సమయానికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రథ మహోత్సవ పూజలు అతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారి రథానికి ప్రత్యేక అలంకరణలు చేసి, పూలతో, దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం అమ్మవారి రథాన్ని మహా శోభాయాత్రగా ఊరేగించగా, డప్పుల మోతలు, బాజాలు, భక్తిగీత ాలు, హర్షాతిరేక నినాదాలతో కొండంతా మార్మోగింది. యువకులు, మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొని రథయాత్రను కనుల పండుగగా మలిచారు.రథం గ్రామ వీధుల గుండా సాగుతున్న వేళ భక్తులు పూల వర్షం కురిపిస్తూ అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు పాల్గొనడం, గ్రామీణ కళారూపాలు, భక్తి నృత్యాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి, సంప్రదాయం, సంస్కృతి మేళవించిన ఈ జాతర గ్రామీణ జీవన శైలికి ప్రతీకగా నిలిచి, తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలకు ప్రాణం పోసింది.ఈ సందర్భంగా ధర్పల్లి సీఐ బిక్షపతి సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల భద్రత దృష్ట్యా ఎస్సై జె. రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, జనసంచారం పర్యవేక్షణ చేపట్టారు. వారి సమర్థవంతమైన చర్యలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర శాంతియుతంగా కొనసాగింది.

ఈ విధంగా త్రీ హిల్స్ అన్నపూర్ణ జాతర మహోత్సవం భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటూ, రథ మహోత్సవంతో అత్యంత ఘనంగా, వైభవంగా ముగిసింది. భవిష్యత్తులో ఈ జాతరను మరింత విస్తృత స్థాయిలో, మరిన్ని సౌకర్యాలతో నిర్వహించాలని భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## పేదలకు ఆహార ధాన్యలు పంపిణి

**ఆర్మూర్,జనవరి 18(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్, రక్ష స్వచ్చంద సేవా సంస్థ, ఆధ్వర్యములో ఆర్మూర్ లోని జిరాయత్ నగర్ లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన "అవ్వకు బువ్వ" కార్యక్రమములో ప్రతి నెలలో భాగంగా అతి నిరుపేద వృద్ధులకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 63 మంది పేదవృద్ధులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా అతినిరుపేద వృద్ధుల ఆకలి తీర్చడానికి తమవంతు కృషి చేస్తున్నాం. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. త్వరలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందం నరహరి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు డి ఆర్ బేతు గంగాధర్, తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, సభ్యులు మక్కల సాయినాథ్, గోక శరత్, నరేశ్, ఖొడే శ్రీనివాస్, విష్ణు, చైతన్య, మహేష్, రాజశేఖర్, కళ్యాణ్, మేతాబ్ సింగ్, రాజేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు .




## ఇస్రోజీవాడిలో గ్రామంలో స్నేహితుల ఆధ్వర్యంలోభాస్కర్ జన్మదిన వేడుకలు

**కామారెడ్డి రూరల్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చిన్ననాటి స్నేహితుల ఆధ్వర్యంలో భాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కేక్ కట్ చేసి భాస్కర్?కు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.చిన్ననాటి స్నేహబంధాన్ని మరింత బలపరిచేలా ఈ వేడుకలు ఆత్మీయంగా జరిగాయి. స్నేహితులు మాట్లాడుతూ భాస్కర్ మంచి మనసుతో అందరితో కలిసిమెలసి ఉండే వ్యక్తి అని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటాడని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు, నరేష్ నవీన్ స్వామి గణేష్ ప్రశాంత్ భాస్కర్ సురేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొని భాస్కర్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. తదితరులు పాల్గొన్నారు



## పుణ్యస్నానాలకు పాదయాత్ర



**రామారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి గ్రామంలోని 5:30 బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గ్రామం నుండి మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర ఆలయం వరకు కాలినడకన వెళ్లడం జరిగింది. తదుపరి బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద పుణ్యస్నానాలు,ఈ యొక్క అమావాస్య సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద పుణ్యస్నానాలు ఆచరించడం శ్రేష్టంగా భావించి స్వామి వారి దర్శనం తదుపరి తీర్థప్రసాదాలు తీసుకొని తిరుగు ప్రయాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5:30 బ్యాచ్, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో చేనేత, బీడీ కార్మికులు

- బీడీ కార్మికులకు పనులు లేక పస్తులు
- చేనేత కార్మికులకు తప్పని తిప్పలు
- ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని ఆశల పల్లకి ఎక్కించిన ప్రభుత్వం



**భిక్కనూరు, జనవరి 19 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక, బీడీ, చేనేత కార్మికుల బతుకులు అస్తవ్యస్తం అయ్యాయి. ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని, మహిళలను ఆశల పల్లెకిలో ఎక్కించి ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా, ఉపాధి లేక అప్పుల పాలవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి చేనేత,బీడీ కార్మికులకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, వారికి చేతినిండా పని ఉండే విధంగా చొరవ తీసుకొని ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## కాలబైరవ స్వామికి ప్రత్యేక పూజలు



**రామారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారికి మాఘమా అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

ఘనంగా నిర్వహించడం జరిగింది. అమావాస్య సందర్భంగా స్వామివారికి అంగరంగ వైభవంగా స్వామివారిని అందంగా ముస్తాబు చేసి భక్తులకు ప్రజలకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**- నిజామాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం**
**-గూపన్ పల్లి, ముబారక్ నగర్ డివిజన్లో రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**






**నిజామాబాద్ రూరల్: జనవరి,18 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ కార్పొరేషన్ లోని గూపాన్ పల్లి డివిజన్లో కోటి రూపాయల పనులకు, ముబారక్ నగర్ డివిజన్ మరో కోటి రూపాయల అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గూపనపల్లి డివిజన్లో సీసీ రోడ్లకు, కల్వర్టులకు, డ్రైనేజీలకు కలిపి కోటి రూపాయలు నిధులతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గంగస్థాన్ ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూపన్ పల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల హామీ ఇచ్చారు. మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిని గ్రామస్తులు సేకరించి, ఇస్తే వెంటనే నిర్మాణం కోసం పనులు చేపడతామని అన్నారు. గంగస్థాన్ ఫేజ్ 2 లో రోడ్లు డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేపట్టామని అన్నారు. గుపన్ పల్లి డివిజన్ కి ఇప్పటివరకు 6 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుపన్ పల్లి ని మర్చిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో గుపన్ పల్లి కి 6 కోట్ల నిధులు అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం ముబారక్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన కోటి రూపాయలు నిధులతో డ్రైనేజీ సిసి రోడ్లు కల్వర్టులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ముబారక్ నగర్ డివిజన్ కి ఇప్పటివరకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ రకాల పనులు చేపట్టమని అన్నారు. ప్రస్తుతం కోటి రూపాయలతో ముబారక్ నగర్ లోని లక్ష్మీ ప్రియ నగర్, జనప్రియ నగర్,వివిధ కాలనీలలో సీసీ రోడ్లు కల్వర్టులు డ్రైనేజీ కొరకు కోటి రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముబారక్ నగర్ డివిజన్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు సంవత్సరాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రతి పేదవాడికి ప్రతి సంక్షేమ పథకం అందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంత కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని, వడ్డీ లేని రుణాలు, అద్దె బస్సులు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. లక్ష్మీ ప్రియ నగర్, జనప్రియ నగర్ తారక నగర్ లల్లో రోడ్లు డ్రైనేజీలు వేసామని అన్నారు. త్వరలో నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు వస్తున్నాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, నిజామాబాద్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అవుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. సిడిపి నిధులతో 10 లక్షల రూపాయలతో మహిళా భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎడ్యుకేషన్ కు ఎక్కువ నిదులు ఇచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ చుట్టూ రింగ్ రోడ్ కు ప్రతిపాదనలు పంపించామని అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు నరేష్, గుపన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ ముబారక్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ హనుమండ్లు, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, లక్ష్మీ ప్రియ నగర్ కాలనీ అధ్యక్షులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య సందర్భంగా కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**కమ్మర్ పల్లి జనవరి18, ప్రజా జ్యోతి.**
కమ్మర్‌పల్లి మండలం చౌట్ పల్లి గ్రామ శివారులో స్వయంభుగా వెలిసిన ప్రసిద్ధ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో మౌని అమావాస్య సందర్భంగా ఆదివారం వైభవోపేత కార్యక్రమాలు గంగా ప్రసాద్ భువన దీక్షితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సద్గురు మానవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో, జగద్గురు శంకరాచార్యుల అనుగ్రహంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఆలయ ప్రాంగణంలోని కోటి లింగాల గుట్ట వద్ద గంగ,గోదావరి పాయలతో నిర్మితమైన కోటి పుష్కరిణిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.అనంతరం కోటిలింగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో భక్తుల కమ్మర్ పల్లి మండలం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.





## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

**మోర్తాడ్ జనవరి 18(ప్రజా జ్యోతి)**
మోర్తాడ్ మండలం ధర్మోర గ్రామంలో మద్దికుంట భాగ్యలక్ష్మి సాయిరాం నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆదివారం ముత్యాల సునీల్ కుమార్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ప్రజా ప్రభుత్వ గొప్పతనానికి నిదర్శనం భాగ్యలక్ష్మి సాయిరాం కట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని సొంత ఇంటిని నిర్మించుకోవాలనుకున్న వారి కల మన ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని భవిష్యత్తులో నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మాజీ మంత్రి మహిపాల్ రెడ్డీ వర్ధంతి



**కమ్మర్ పల్లి జనవరి 18,ప్రజా జ్యోతి.**
మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో వున్న సమాధి వద్ద అయన సతీమణి మాజీ ఏం ఎల్ ఏ అన్నపూర్ణ అమ్మ, కుటంబసభ్యులు పూల మల వేసి నివాళిళ్ళు అర్పించారు. అనంతరం ఆర్మూర్ మామిడిపల్లి చౌరస్తా లో గల వారి విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి మరియు బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహనరెడ్డి , జిల్లా కార్యదర్శి జి నర్సారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, అన్ని మండలం అధ్యక్షులు కమ్మరపల్లి బి జె పి మండల పార్టీ అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి మరియు మండల ప్రధాన కార్యదర్శి సోమా నరేష్ మండల ఉప అధ్యక్షులు సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు



## మోర్తాడ్ ఆలయంలో అధ్యయనోత్సవాలు



**మోర్తాడ్ జనవరి 18(ప్రజా జ్యోతి)**
అత్యంత పురాతనమైన మోర్తాడ్ లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. వైష్ణవ ఆలయాల్లో ప్రతీ యేటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అధ్యయనోత్సవాలు నిర్వహించడం సాంప్రదాయం. తిరువాయిమొడి పాశు రాలను మూడు రోజుల పాటు అనుసందిస్తారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ చార్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో అధ్యాపకుడు శిరశినహల్ శ్రీనివాస మూర్తి పాశురాలను అనుసందిస్తున్నారు. సోమవారం రాత్రి జరిగే పరమ పథోత్సవంతో అధ్యయనోత్సవాలు ముగిస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు సీజ్

**ఇందల్వాయి, జనవరి 18,( ప్రజా జ్యోతి న్యూస్):**
ఇందల్వాయి స్టేషన్ పరిధిలోని గౌరారం లింగాపూర్ వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున ఇందల్వాయి ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు వెళ్లి చూడగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై సందీప్ అనంతరం వారిని ప్రశ్నించగా పర్మిషన్లు లేకున్నా పర్మిషన్లు ద్వారానే కొడుతున్నామని తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన అన్నారు తెలిపారు, ఈ మేరకు ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందీప్ తెలిపారు, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎటువంటి అనుమతి లేకుండా వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై సందీప్ వెల్లడించారు, ట్రాక్టర్ యజమానులతో పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు



# మాఘ అమావాస్యనాడు లొంక రామలింగేశ్వర క్షేత్రంలో మహా భక్తి సంద్రం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 18 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీలంక రామలింగేశ్వర ఆలయంలో ఆదివారం

మాఘ అమావాస్య సందర్భంగా శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి వారి మహా క్షేత్రంలో భక్తి వైభవం అంగరంగ వైభవంగా వెల్లివిరిసింది. ఉదయం తొలిసాంద్ర వేళల నుంచే క్షేత్రానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. ఆలయ ప్రాంగణంలోని పుణ్య పుష్కరిణిలో భక్తులు మాఘ స్నానాలు ఆచరించి, పాప విమోచనం కలుగుతుందనే విశ్వాసంతో శివనామస్మరణలు చేస్తూ పరమేశ్వరుని దర్శించుకున్నారు.మాఘ మాసంలో శివ దర్శనం, మాఘ స్నానం విశేష ఫలితాలను ఇస్తాయని పురాణోక్త నమ్మకంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, మహా మృత్యుంజయ హోమాలు నిర్వహించగా, ఆలయం మొత్తం వేద మంత్రోచ్చారణలు, ఓంకార నాదాలతో మార్మోగింది. భక్తులు తమ కుటుంబాల శ్రేయస్సు, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కోరుతూ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించారు.ప్రతి ఏటా మాఘ మాసంలో నిర్వహించే ఈ కార్యక్రమం ఈ సంవత్సరం మరింత విశేషతను సంతరించుకుంది. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో లొంక రామలింగేశ్వర క్షేత్రం శివభక్తుల సంద్రంలా మారింది. “హర హర మహాదేవ” నినాదాలతో, శివనామస్మరణలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా స్వామివారి దర్శనంతో ఆనందం వ్యక్తం చేశారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, క్యూలైన్ ఏర్పాట్లు, నీడ, వైద్య సహాయం వంటి సకల వసతులు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించి సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. అన్నదానం మహా పుణ్యకార్యమని భావించి పలువురు దాతలు స్వచ్ఛందంగా సహకారం అందించారు. అన్నప్రసాద శాల వద్ద క్రమశిక్షణతో భక్తులకు వడ్డన జరగడంతో అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.

భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా, ధర్పల్లి సీఐ బి. బిక్షపతి స్వయంగా క్షేత్రానికి చేరుకుని బందోబస్తును పర్యవేక్షించారు. ట్రాఫిక్



నియంత్రణ, జనసందోహం క్రమబద్ధీకరణ వంటి చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.ఆలయ పురోహితుడు దండాల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఆయన శివ మహాత్మ్యాన్ని వివరించుతూ మాఘ అమావాస్య ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేశారు. భక్తులు స్వామివారి ఆశీస్సులతో తమ కోరికలు నెరవేరాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అవధూత గంగాధర్, ఎన్నం రాజారెడ్డి, తాళ్ళ శ్రీనివాస్, బాడాల సంతోష్, దాసరి మారుతి, కనగందుల నవీన్, భూపతి రాజ్, మాజీ ఎంపీపీ మంజుల ప్రకాష్, అన్నిల్ దేవి నాగేష్, ప్రశాంత్, బినీల్ రెడ్డి, సల్ల భాస్కర్, అల్లిపురం రాజు, బాడాల రామకృష్ణ, కోట నరేష్, కాసుల మోహన్, ప్రసాద్, కనగందుల సతీష్, పులి గంగాధర్, చెరుకుపల్లి లక్ష్మణ్, శ్రీరామ్ చారి, బాడాల నారాయణతో పాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విధంగా మాఘ అమావాస్య సందర్భంగా లొంక రామలింగేశ్వర స్వామి వారి మహా క్షేత్రంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటూ ఘనంగా ముగిశాయి.

## ఇందల్వాయి సర్పంచ్ ను సన్మానించిన అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్



**ఇందల్వాయి, జనవరి 18,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన సర్పంచ్ లోకాని గంగామణి,గంగారాం, ఉప్ప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లను కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్, శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుధాకర్, గొల్ల సాయిలు,దశరథ్, నారగౌడ్, నర్సింగ్, సతీష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.



**మోర్తాడ్ జనవరి 18(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామానికి చెందిన నందన్ గౌడ్ వాళ్ళ అమ్మ సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి సంతాపాన్ని తెలపరు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలింపు 35.60 క్వింటాళ్లు స్వాధీనం

**నిజాంబాద్ రూరల్: జనవరి, 18 (ప్రజాజ్యోతి)**

మోపాల్ మండలం కాల్ పోల్ తాండ గ్రామానికి చెందిన వ్యక్తి దేవత్ ప్రవీణ్ శనివారం ఉదయం 10:30 గంటల సమయంలో అక్రమంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కల్?పోల్ తండా గ్రామానికి చెందిన దేవావత్ ప్రవీణ్ అనే వ్యక్తి పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారంతో ముగ్పాల్ ఎస్.ఐ. ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.

సిర్పూర్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించగా టీఎస్ 16 యు సి 6493 నంబర్ గల టాటా ఇన్?ట్రా వి 30 బి ఎస్ వి ఐ గూడ్స్ క్యారేజ్?ను ఆపి పరిశీలించారు. వాహనంలో మొత్తం 35.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం (68 బస్తాలు) ఉన్నట్లు గుర్తించారు. దీంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ముగ్పాల్ ఎస్.ఐ. తెలిపారు.


ఇకపై మండల పరిధిలో ఎవరు కూడా ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలించినా లేదా దుర్వినియోగం చేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. హెచ్చరించారు.



## జాతీయస్థాయి కబాడీ మొదటి బహుమతి గెలుపొందిన క్రీడాకారినికి సన్మానం

**ధర్పల్లి: జనవరి/ 18 (ప్రజా జ్యోతి)**

పల్లె నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన కబడ్డీ క్రీడాకారిని ధర్పల్లి మండల మద్దుల తండా సభావాత్ సంతోష్ నాయక్ కూతురు గౌతమిని బంజారా నాయకులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు మన ఊరికే కాకుండా జిల్లా, రాష్ట్ర పేరు ను జాతీయ స్థాయి వరకు తీసుకువెళ్లి అక్కడ కబడ్డీ పోటీల్లో ప్రధమ బహుమతి తెచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మెగావత్ గౌతమి నీ ఏఐబిఎసచవతీతీచస్ ధర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఏఐబిఎసచవతీతీచస్ ధర్పల్లి మండల అధ్యక్షుడు మెగావత్ మంగత్య నాయక్ ,మెగావత్ దత్త నాయక్ ,మళవత్ లక్ష్మణ్ నాయక్,మళవత్ కిషన్ నాయక్, గుగ్లోత్ మోహన్ నాయక్ బాదావత్ సేవాలాల్ నాయక్, మెగావత్ వసంత్ నాయక్, మళవత్ రవి నాయక్ , మలావత్ గోపీనాయక్ , మెగావత్ బాలు నాయక్, మలావత్ రెడ్డి నాయక్ , మలవత్ రమేష్ నాయక్, మలవత్ రవి నాయక్, సభావాత్ నరేందర్ నాయక్, మలావత్ సతీష్ నాయక్,మలావత్ పరమేష్ నాయక్ సంతోష్ నాయక్ మలవత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ కుమార్





**మెండోరా:జనవరి/18 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలం దూదిగం గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ..గ్రామానికి చెందిన గంగాధర్ వాళ్ల నాన్న ఆంజనేయులు ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది.అలాగే అదే గ్రామానికి చెందిన గంగాధర్ కుమారుడు మర్ఫి ఇటీవల పటాకులు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడ్డాడు ఈరోజు ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.